జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 21-8-2025


కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 20, (ప్రజాజ్యోతి)

రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణంలోని పలు స్వీట్ షాప్స్ పై బుధవారం ఆహార భద్రత విభాగం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ ఖలీల్, గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్ రెడ్డి పాల్గొన్నారు. నగరంలోని టవర్ సర్కిల్ వద్ద అనిల్ స్వీట్స్ %డ% బేకరి, ఆనంద్ స్వీట్స్, అలాగే ముకరంపురలోని మహారాజా స్వీట్స్ పై తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో అధికారులు పలు లోపాలను గుర్తించారు. స్వీట్స్ తయారు చేసే కిచెన్లో అపరిశుభ్రంగా ఉండటం, తయారుచేసిన స్వీట్స్ సరైన రీతిలో భద్రపరచకపోవడంతో వాటిపై ఎలుకల మలం గుర్తించబడింది. కిచెన్లలో డ్రైనేజీలు బ్లాక్ అయి దుర్వాసనతో నిండివుండటం, నిల్వ ఉంచిన పాలలో ఈగలు, దోమలు పడటం, పరిమితికి మించి ఆర్టిఫిషియల్ కలర్స్ వాడటం వంటి అంశాలను అధికారులు గుర్తించారు.తయారీ సిబ్బంది ఎటువంటి భద్రతా జాగ్రత్తలు పాటించకపోవడం కూడా గమనించబడింది. దీంతో ఆనంద్ స్వీట్స్, మహారాజా స్వీట్స్ లో ఉన్న నాసిరకం స్వీట్స్ ను వెంటనే పారవేశారు. ఆనంద్ స్వీట్స్ లో 20 లీటర్ల పాలు, మహారాజా స్వీట్స్ లో 10 కిలోల బాదుషా, 3 కిలోల ఖారాను అధికారులు వెదజల్లించారు.తదుపరి చర్యల కోసం గుర్తించిన స్వీట్స్ నుండి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపినట్టు అధికారులు తెలిపారు.





# ఏదీ ఫుడ్ సేఫ్టీ?

**- స్వీట్ షాపుల్లోని పాలలో ఈగలు, దోమలు - పరిమితికి మించి కృత్రిమ రంగులు - ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడుల్లో వెలుగులోకి...**

## గణేష్ ఉత్సవాలకు భద్రతా ఏర్పాట్లు చేయాలి

- నేర సమీక్ష సమావేశంలో సీపీ గౌస్ ఆలం

6 లో..



## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**రైతులకు సరిపడా యూరియా సరఫరా**

**సుల్తానాబాద్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు -20: సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

5 లో..



# ఘనంగా ధర్మపురి పట్టణంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## పాల్గొన్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్



ధర్మపురి,ఆగస్టు20,(ప్రజాజ్యోతి)

ధర్మపురి పట్టణంలోని నంది చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ నాటి ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికారు. ప్రపంచంతో పోటీ పడే స్థాయికి భారత్‌ను చేర్చిన దూరదృష్టి గల నాయకుడు ఆయన. దేశంలో మతసా మరస్యం కోసం సద్భావన యాత్ర చేపట్టారు. కంప్యూటర్ రంగానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యతనిచ్చిన ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఐటీ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాల రూపకల్పన,18 ఏళ్ల యువతకు ఓటు హక్కు, గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు చేరే విధానాన్ని ఆయన ప్రవేశపెట్టారు అని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోర్ట్ ఫోలియో జడ్జి ని హైకోర్టులో కలిసిన ధర్మపురి న్యాయవాదులు



ధర్మపురి,ఆగస్టు, 20,(ప్రజాజ్యోతి)

ధర్మపురి లో 2021 సంవత్సరములో కోర్టు ఏర్పాటుకాగా ప్రస్తుతం ఉన్న తాత్కాలిక భవనాన్ని శాశ్వత భవనంగా కేటాయించాలని ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు సీనియర్ బార్ కౌన్సిల్ మెంబర్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో హైకోర్టు లో పోర్టు ఫోలియో జడ్జి యారా రేణుకని కలిసి కోరడం జరిగింది. వారు దానికి సానుకూలంగా స్పందించినారు. ఈ సందర్భంలో ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్ ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్ జాయింట్ సెక్రటరీ గూడ జితేందర్ రెడ్డి సీనియర్ ఈసీ మెంబర్ రౌతు రాజేశ్, ఈసీ మెంబర్ కస్తూరి శరత్ కుమార్ లు పాల్గొన్నారు.

# 3లక్షల ఎల్ఓ సి అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



జగిత్యాల టౌన్,ఆగస్టు 20,(ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణ 44వ వార్డుకు చెందిన మహమ్మద్ లియాఖత్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా స్థానిక యూత్ నాయ కులు ఫారూఖ్ లియా ఖత్ ఆరోగ్య,ఆర్థిక పరిస్థితి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రిలో గుండె శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 3 లక్షల రూపాయల ఎల్ఓసిని లియాకత్ కుటుంబ సభ్యులకు హైదరాబాదులో అందజేశారు.ఈ సందర్భంగా శస్త్ర చికిత్స నిమిత్తం 3లక్షల రూపాయల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన లియాఖత్ కుటుంబ సభ్యులు.

# టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో సంకల్ప ర్యాలీ



జగిత్యాల టౌన్, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి) : జీవిత బీమా అవగా హన పెంపొందించే ఉద్దేశంతో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో సంకల్ప ర్యాలీ ని జగిత్యాల పట్టణంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ క్లస్టర్ హెడ్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశభక్తి ఉన్న ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఉండాలి కుటుంబాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరికీ జీవిత బీమా తప్పనిసరి అన్నారు.ఈ ర్యాలీలో 100 మీటర్ల జాతీయ పతాకాన్ని మెరుపుగా పట్టుకుని, సుమారు 200 మంది సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ర్యాలీ టాటా ఏఐఏ ఆఫీసు నుండి ప్రారంభమై టవర్ సర్కిల్, తహసీల్దార్ చౌరస్తా, కొత్త బస్టాండ్ ర్యాలీ తీశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ లెంకల శ్రీకాంత్,మేనేజర్ ఆవునూరి మహేష్,లీడర్లు సృజన్, గూడెల్లి రాజు, రాగిల్ల రాజేందర్, బాపురెడ్డి, పవన్, అనిల్, రవికుమార్, లావణ్య, జయంతి, హరీష్, సాయికృష్ణ, గంగాధర్, శ్రీనివాస్,అడ్వైజర్లు పాల్గొన్నారు.

# టిపిసిసి లీగల్ సెల్ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రావాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ కి ఆహ్వానం



జగిత్యాల ఆగస్టు, 20, (ప్రజా జ్యోతి ) శనివారం రోజున దేవిశ్రీ గార్డెన్ జగిత్యాల లో జరిగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీపీసీసీ సమావేశం లో ముఖ్య అతిథి గా పాల్గొనాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి ఆహ్వానించిన జగిత్యాల జిల్లా టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ మొహమ్మద్ సలీం, మరియు న్యాయవాదులు టి పి సి సీ శ్రీనివాస్, చిర్ర దిలీప్ తదితరులు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

# కోళ్లదాన లారీ బోల్తా



కొడిమ్యాల,ఆగస్ట్ 20,(ప్రజాజ్యోతి): మండలంలోని తిప్పాయపల్లి గ్రామ శివారులో బుధవారం కోళ్లదాన లారీ బోల్తాపడింది.జగిత్యాల నుండి జనగామకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

# విజ్ డమ్,విద్యాభారతి పాఠశాలల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




కొడిమ్యాల,ఆగస్ట్ 20,(ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోని విజ్ డమ్,విద్యాభారతి పాఠశాలల్లో బుధవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలతో ఆకట్టుకున్నారు.అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టి వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# నూతన కార్యవర్గం ఎన్నిక



కొడిమ్యాల,ఆగస్ట్ 20,(ప్రజాజ్యోతి):

మండల విశ్వ బ్రాహ్మణ కర్ర పని సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా పోనుగంటి ఆంజనేయులు,గౌరవ అధ్యక్షుడిగా కంచర్ల రాజమురళి,ఉపాధ్యక్షులుగా పాములపర్తి అంజయ్య,కంచర్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా బాసోజి రమేష్,కోశాధికారిగా చొప్పదండి బ్రహ్మానందం,సహాయ కార్యదర్శిగా అక్కెపెల్లి నర్సింహచారి లను ఎన్నుకున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం




కొడిమ్యాల,ఆగస్ట్ 20,(ప్రజాజ్యోతి):

మండలం తిర్మలాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మల్యాల విద్యుత్ శాఖ ఏడిఈ మహేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు తిర్మలాపూం ్,సూరంపేట ,కోనాపూర్,దమ్మయ్యపేట,హిమ్మత్రావుపేట,డబ్బుతిమ్మయపల్లి,రాంసాగర్, శనివారంపేట,గంగారాం తండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

# కురుమ యువజన సంఘం అధ్యక్షునిగా జిట్టా కుమార్



**చొప్పదండి ,ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి కురుమ యువజన సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించారు. అధ్యక్షునిగా జిట్టా కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గుంటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నిట్టు మునేష్, క్యాషియర్ గా పెద్ది సంపత్, కార్యదర్శిగా రాజన్నల రాజు, సంయుక్త కార్యదర్శిగా బండారి రాజు, కార్యవర్గ సభ్యులుగా ఎమండ్ల జగన్, జిట్టా శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, యువత ఐక్యత, సేవా కార్యక్రమాల విస్తరణ కోసం కృషి చేస్తానని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే పథకాలు చేపడతానని అన్నారు. అందరి సహకారం ఆశీస్సులు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ కుల పెద్దలు, నాయకులు, యువజన సభ్యులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాన్ని అర్పించిన మహానేత రాజీవ్ గాంధీ

**ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)**
దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానేత రాజీవ్ గాంధీని స్మరించుకుంటూ ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ మాట్లాడుతూ %రాజీవ్ గాంధీ ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడ్డారని గుర్తుచేశారు. కంప్యూటర్లు, టెలికాం, ఐటీ రంగాల్లో భారతదేశానికి కొత్త దారులు చూపిన దూరదృష్టి నాయకుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# సంస్కరణల సృష్టి కర్త రాజీవ్ గాంధీ

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల ఆగస్ట్ 20 ప్రజాజ్యోతి ప్రతినిధి**
నేడు దివంగత మహానేత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణం జువ్వాడి భవన్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఈ దేశానికి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు తీసుకవచ్చిన టెలికమ్యూనికేషన్స్, ఐటి రంగం, అలీన విధానం, 18 ఏళ్లకే ఓటు హక్కు, గ్రామాలకు టెలిఫోన్ విస్తరణ, ఎడ్యుకేషన్ పాలసీ, పొరుగు దేశాల పట్ల మైత్రి ఇలా చెప్పుకుంటు పోతే దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తెచ్చిన ధీరుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అయినప్పటికీ కొంత మంది ఎల్ టి టి ఇ ఉగ్రవాదులు ఆయన్ను పగ బట్టి 1992 మే21 న పెరుంబుదూర్ లో ఆయన్ను హత్య చేశారు.ఆయన్ను హత్య చేయడాన్ని యావత్తు దేశం మొత్తం ఖండిస్తూఆ రోజును జాతీయ ఉగ్రవాద నిర్మూలన దినోత్సవంగా జరుపుకుంటున్నారు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, పట్టణ కార్యదర్శి మేకల నరసయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎం బేరి నాగభూషణం, వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య ,కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, చిట్యాల లక్ష్మీనారాయణ, సదుల వెంకటస్వామి, ఎడ్ల రమేష్, ముక్కెర లింబాద్రి, ముల్క ప్రసాద్, డాక్టర్ రమేష్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు

# కొంతం రాజం జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు**

**కోరుట్ల ఆగస్ట్ 20 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జన్మదిన వేడుకలను స్థానిక ఏసుకొని గుట్ట ప్రాంతంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొంతం రాజం ను శాలువాతో సన్మానించారు. అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు



ఏలేటి మహిపాల్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, మాజీ కౌన్సిలర్ ఎంబెర్రీ నాగభూషణం, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మ్యాకల నర్సయ్య, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం, శ్రీరాముల అమరేందర్, నాయకులు ఎడ్ల రమేష్,ముల్క ప్రసాద్, సురేష్ గౌడ్ ,పోతుగంటి శంకర్, చిట్యాల లక్ష్మీనారాయణ, రిజ్వాన్ పాషా, ముక్కెర లింబాద్రి, ఎత్తి రాజం, నరసయ్య, ముంజరాజం, రియాజ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదార నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**పోలీస్ కానిస్టేబుల్, హోం గార్డ్ లపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు**

**మెట్ పల్లి డిఎస్పి అడ్లూరి రాములు**





**కోరుట్ల ఆగస్ట్ 20 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న బ్లూ కోట్ సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్ గంగాధర్, హోం గార్డ్ జాహీద్ లపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు మెట్పల్లి డీఎస్పీ అడ్లూరి రాములు తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం..కోరుట్ల పట్టణంలోని తాళ్ల చెరువు ప్రాంతంలో మంగళవారం రోజున రాత్రి 10 గంటల సమయంలో కొందరు మత్తులో తూలుతూ అసభ్యకరంగా కేకలు వేస్తూ చాలా ఇబ్బందికరంగా ప్రవర్తిస్తున్నారని “100” డయల్ కాల్ రాగా, విధుల్లో ఉన్న బ్లూ కోట్ సిబ్బంది గంగాధర్, హోం గార్డ్ జాహీద్ లు ఆ ప్రాంతానికి చేరుకొని మద్యం మత్తులో యువకులను అక్కడి నుండి వెళ్లాలని, న్యూసెన్సు చేయొద్దని సూచించారు. అక్కడ మద్యం సేవిస్తున్న మహమ్మద్ యాసిన్ తండ్రి. మొయినుద్దీన్ కోరుట్ల పట్టణం అనే వ్యక్తి విధుల్లో ఉన్న బ్లూ కోట్ సిబ్బంది గంగాధర్, హోం గార్డ్ జాహీద్ లపై దాడి చేసి గాయపరిచవాడు. కానిస్టేబుల్ గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరుట్ల ఎస్సై ఎం.చిరంజీవి మహమ్మద్ యాసిన్ పై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టి, బుధవారం అతనిని అరెస్ట్ చేసి, కోరుట్ల జుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, అతనికి 14 జుడిషియల్ రిమాండ్ విధించారు. మహమ్మద్ యాసిన్ పై గతంలో రెండు హత్య ప్రయత్నం కేసులు ఉన్నాయని, అతని పై రౌడి షీట్ తెరవడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా విధి నిర్వహణలో ఉన్న పోలిస్ సిబ్బంది విధులకు ఆటంకపరిచి, దాడులు చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై రౌడి షీట్ కుడా తెరుస్తామని డీఎస్పీ అడ్లూరి రాములు హెచ్చరించారు.

# ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే

**గణేష్ చవితి సందర్భంగా నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు.**

**వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలి.**



**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 20( ప్రజా జ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆకస్మికంగా బుధవారం ముస్తాబద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లవుడు అందుబాటులో ఉండాలని,పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని ఆదేశించారు.గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారు రూపొందించిన %ట్ట్రజూం://జూశీశ్రీఅఎవజూశీత్శీఙ్రీ.ంజూశీ- శ్రీఅఎవ.ఙ్రశీజ.అఅ%/ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవలని సూచించారు.గణేష్ చవితి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,డి.జే యజనులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు.వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని,ప్రజలు కూడా వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.గంబీరావుపేట,లింగన్నపేట గ్రామాల మధ్య వరద ప్రవాహం ఎక్కువ ఉండి రాకపోకలకు ఇబ్బంది తలెత్తగా స్థానిక ఎస్.ఐ రమాకాంత్ తో కలసి పరిశీలించి అటు వైపు ఎవరు పోకుండా ఇరువైపులా బారికేడ్లు, సూచిక బొడ్లు ఏర్పాటు చేయాలని,అవసరం మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎస్పీ వెంట ఎస్.ఐ గణేష్ ,సిబ్బంది ఉన్నారు.

# గరం గరం రైతుల గందరగోళం

**బొప్పాపూర్‌లో యూరియా రగడ- పోలీసుల ఎదుటే టీఆర్ఎస్ కాంగ్రెస్ నేతల వాగ్వాదం**

**స్వయంగా మధ్యలో నిలిచి శాంతి పరచిన సీఐ శ్రీనివాస్**

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్‌లో యూరియా కొరత కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల మధ్య రగడకు దారి తీసింది.గ్రామానికి లారీ ద్వారా 460 యూరియా సంచులు రాగా, రైతులు అందరికీ సరిపోతాయని భావించారు. అయితే, వాటిలో కేవలం 240 సంచులు మాత్రమే దింపి, మిగిలిన 220 సంచులను మరో గ్రామానికి తరలించనున్నట్లు తెలియడంతో వివాదం తలెత్తింది.గ్రామ టీఆర్ఎస్ నాయకులు, రైతులు యూరియాను స్థానికులకు అందించాలని పట్టుబడగా, కాంగ్రెస్ నాయకులు కూడా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేరా బేగం భర్త గౌస్ యూరియాను మరో గ్రామానికి తరలించాలని చెప్పడంతో వాగ్వాదం మరింత ముదిరింది."ఇక్కడికి వచ్చి మాట్లాడటానికి నీవెవరు?" అని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించగా, కాంగ్రెస్ నాయకులతో మాటల యుద్ధం తలెత్తింది. పరిస్థితి వేడెక్కడంతో ఇరుపార్టీల నేతలు ఒకరిపై ఒకరు దూసుకెళ్లే స్థితికి చేరుకున్నారు.ఈ సమాచారం అందుకున్న ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బందితో అక్కడికి చేరుకుని స్వయంగా మధ్యలో నిలబడి నేతలను



శాంతింపచేయడానికి ప్రయత్నించారు. ఆవేశంలో ఉన్న నేతలను పక్కకు నెట్టినా వారు వాదులాడుతూనే ఉండటంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొందితరువాత సీఐ శ్రీనివాస్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇరు పార్టీల నాయకులను గట్టిగా మందలించారు. ఆయన ప్రయత్నాలతో చివరికి నేతలు, రైతులు శాంతించగా, పరిస్థితి అదుపులోకి వచ్చింది.గ్రామ రైతులకు అవసరమైన యూరియా సరఫరా అయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు సంబంధిత అధికారులను కోరారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో రేషన్ డీలర్ల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ఈ వివరాలను సంఘ సభ్యులు ప్రకటించారు.అధ్యక్షుడిగా అందే చందయ్య, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ బాబా, ప్రధాన కార్యదర్శిగా ముక్క శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చల్ల మధుసూదన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా బత్తుల లక్ష్మి, కోశాధికారిగా జవాజి రాజు ఎన్నుకోబడ్డారు.ముఖ్య సలహాదారులుగా తాటిపల్లి శ్రీనివాస్, కెమ్మసారం దుర్గయ్య, క్యారం రేణుక మహేందర్, మూడవత్ రాజేశ్వరి ఎంపికయ్యారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు బహకరించిన ఎంఈఓ




**చొప్పదండి, ఆగస్టు 20(ప్రజా జ్యోతి)**
చొప్పదండి మండలం పెద్దకుర్మపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి పి. మోహన్ బుధవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గత విద్యాసంవత్సరం ఇద్దరు ముగ్గురు పిల్లలతో ముసివేతకు సిద్ధంగా ఉన్న పాఠశాలను కాపాడుకోవటం కొరకై ఈ విద్యాసంవత్సరం ఆరంభంలో ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయినిలు ఎంతో శ్రమించి బడిబాటలో ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులను ఒప్పించి పాఠశాల విద్యార్థుల సంఖ్యను ఇరవైకి పెంచటం వీరి పనితీరుకు నిదర్శనమన్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగటం వల్ల తాను విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను బహుమతిగా అందించానన్నారు. ఈ సందర్బంగా విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పదివేల రూపాయల విలువైన స్పోర్ట్స్ డ్రెస్సులు మండల విద్యాధికారి తమ విద్యార్థులకు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. రేవతి మాట్లాడుతూ బడిబాటలో భాగంగా . విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులను పాఠశాలలో అడ్మిషన్లు పొందే విధంగా ప్రోత్సహించామని తెలిపారు. ఉపాధ్యాయిని పద్మ సమీప బంధువు అయిన శీలం జైవిక్ పుట్టినరోజు సందర్బంగా విద్యార్థులందరికి మూడు వేల రూపాయల విలువైన స్టీల్ వాటర్ బాటిల్ లు బహుమతిగా అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిమ్మల రేవతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వోడ్నాల శ్రీనివాసరావు,రెవెల్లే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందం, పాఠశాల ఉపాధ్యాయిని పద్మ, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ వీరేశం,గ్రామ పంచాయతీ కార్యదర్శి సల్మాన్ ఖాన్, అంగన్వాడీ టీచర్ సుజాత, కారోబార్ రాజేందర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు విద్యార్థుల ఎంపిక



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 20 (ప్రజాజ్యోతి )**
హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి పలువురు విద్యార్థులను ఎంపిక చేశారు. డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో గిరిజన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఇటీవల దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 19 మంది దరఖాస్తు చేసుకోగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం విద్యార్థులను ఎంపిక చేసేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో డ్రా నిర్వహించారు. మొత్తం ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేశారు.కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన అధికారి



**చొప్పదండి, ఆగస్టు 20(ప్రజా జ్యోతి)::**
చొప్పదండి, రుక్మాపూర్ అంగన్వాడి కేంద్రాలను జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సరస్వతి బుధవారం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలో అర్హులైన వారికే సరుకులు అందేందుకు మూడు విధానాలు పాటించాలని సూచించారు. ఈ కేవైసీ, ఫేస్ క్యాప్చరింగ్, ఆధార్ ఫేస్ మ్యాచింగ్ ద్వారా అర్హులకు సేవలు అందుతాయని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు అందరి ఫేస్ క్యాప్చరింగ్ చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. జిల్లా అధికారి వెంట గంగాధర సి డి పి ఓ నర్సింగరాణి కూడా ఉన్నారు.

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన రామగుండం సిపి





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు 20: నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ మేరకు బుధవారం ఈ వాహనాన్ని రామగుండం సిపి కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎన్నైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకొని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ. రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ మంచిర్యాల్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**రైతులకు సరిపడా యూరియా సరఫరా**

**సుల్తానాబాద్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు -20:**
సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణ చుట్టు విద్యుత్ దీపాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. 12 లక్షల 50 వేల రూపాయల నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎన్.ఎస్.టి యంత్రాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం సుల్తానాబాద్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య సహకార సంఘం గోడౌన్ ను, ఎరువుల షాప్ తనిఖీ చేశారు. ఎరువుల విక్రయం వివరాల రిజిస్టర్ పక్కగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఎక్కడ కొరత లేదని, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా రైతులకు అమ్మాలని, ప్రస్తుత అవసరాలకే కొనుగోలు చేయాలని అనవసరంగా యూరియా నిల్వ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమా దేవి, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 22న పనుల జాతర 2025 ప్రారంభం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జిల్లాలో 18 కోట్ల 43 లక్షల రూపాయల విలువగల 1940 పనులు ప్రతిపాదన**

**మార్చి 2026 నాటికి ఈ పనులు పూర్తి చేయడమే లక్ష్యం**

**పనుల జాతర 2025 పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు -20:**
ఆగస్టు 22న పనుల జాతర 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్, ఉపాధి హామీ పథకం , పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా చేపట్టబోయే కొత్త పనులను పెద్దపల్లి జిల్లాలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పనుల జాతర 2025 లో రాష్ట్ర వ్యాప్తంగా 2199 కోట్ల రూపాయల అంచనా తో పనులు ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో పనుల జాతర 2025 కార్యక్రమం కింద 260 పశువుల పాకలు, 26 గొర్రెల షెడ్లు, 65 కోళ్ల ఫారాలు, 13 పాఠశాల మరుగుదొడ్లు, 130 వర్మీ కంపోస్ట్ గుంతలు, 13 చెక్ డ్యాం,1300 వ్యక్తిగత ఇంకుడు గుంతలు, 65 అజోల సాగు, 2 సెగ్రిగేషన్ షెడ్, 2 ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్, 2 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, 27 అంగన్వాడి భవనాలు, 35 గ్రామపంచాయతీ భవనాలు మొత్తం 1940 పనులను 18 కోట్ల 43 లక్షల 24 వేల రూపాయలతో చేపట్టేందుకు ప్రతిపాదించామని అన్నారు. పనుల జాతర 2025 అభివృద్ధి పనులను మార్చి 2026 లోపు పూర్తి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కోనరావుపేట: ఆగస్టు.20(ప్రజా జ్యోతి)**
కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాత యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన రాజీవ్ గాంధీ ఆశయ సాధన కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు అలాగే అతి చిన్న వయసులోనే భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక సంస్కరణలు చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చందనగిరి గోపాల్ కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్ కరెడ్ల రమేష్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాందాల లింబయ్య మేకల ప్రభాకర్ బీసీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయకులు రాస రవీందర్ రెడ్డి కస్తూరి మధుకర్ రెడ్డి కస్తూరి అనిల్ రెడ్డి నిత్యానందం భగవంత రెడ్డి ధర్మయ్య అంజి గొల్లె రవి తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలకు భద్రతా ఏర్పాట్లు చేయాలి

## -నేర సమీక్ష సమావేశంలో సీపీ గౌస్ ఆలం






**కరీంనగర్ క్రైం, ఆగస్టు 20 ,ప్రజాజ్యోతి:**
గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరిగేలా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు కమిషనర్ గౌస్ ఆలం ఆదేశించారు,బుధవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం సీపీ నిర్వహించారు,ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని,ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు.ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కమీషనరేట్ వ్యాప్తంగా శాంతి,సంక్షేమ కమిటీలతో సమావేశాలు నిర్వహించాలన్నారు.సర్కిల్ ఇన్స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు.

సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన కొత్త సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు,ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (ఏ. ఆర్.) భీంరావు, ఏసీపీలు, వెంకటస్వామి (టౌన్), హుజురాబాద్ ఏసీపీ వి మాధవి , యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్బి), వేణుగోపాల్ (సీటీసీ), సతీష్ , విజయకుమార్ (రూరల్), శ్రీనివాస్ జి (సీసీఆర్బి), నర్సింహులు (సీసీఎస్) లతో పాటు కమీషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్.హెచ్.ఓ. లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణపై ప్రదర్శన

## పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అన్న ప్రసన్న కుమారి




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 20:**
వరల్డ్ మస్కిటో డే సందర్భంగా పెద్దపల్లి వైద్య ఆరోగ్యశాఖ కీటక జనిత వ్యాధుల నివారణ విభాగం ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి స్థానిక బస్టాండ్ నందు దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న కుమార్ పాల్గొని మాట్లాడారు. దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు వస్తాయి. దోమల నివారణకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాము. ఈ దోమల నివారణ చర్యలను ఇంకా ఉధృతం చేయాలనే ఈ సంవత్సరం నినాదంతో ముందుకు పోదామని అన్నారు. దోమలు పెరగకుండా, కుట్టకుండా వ్యక్తిగతంగా , సమాజపరంగా చర్యలు తీసుకోవాలని తద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చు అని అన్నారు. వ్యక్తిగత జాగ్రత్తలు: దోమలు కుట్టకుండా శరీర భాగాలను పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను వాడాలి. ఇంటి కిటికీలకు ద్వారాలకు దోమతెరలను (మెష్ ) వాడాలి. సాయంత్రం వేళలో కిటికీలను తలుపులను మూసి ఉంచాలి. మస్కిటో కాయిల్స్, మస్కిటో రిఫలెంట్స్ వాడాలి. **సమాజపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి ముఖ్యంగా కొబ్బరి చిప్పలు ఖాళీ టైర్లు సీసాలు , రోల్లు మొదలగువు వాటిలలో నీళ్లు నిలుస్తాయి కావున అటువంటి వాటిని ఆరు బయట ఉంచకూడదు. కూలర్లోని నీటిలను ప్రతిరోజు తొలగించాలి. వారం కు ఒకసారి నీటిని నిల్వ వుంచుకునే డ్రమ్ములు, ట్యాంక్ లు ఖాళీ చేసి డ్రై డే పాటించాలి. నీటి గుంటలు ఉన్నచో పూడ్చి వేయాలి. పూడ్చలేని నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ వేయాలి. నీటి గుంటలను గుర్తించి పూడ్చి వేయడం, ఆయిల్ బాల్స్ వేయడం లేదా పనికి రాని ఆయిల్ చల్లడం, అందులో ముంచిన గుడ్డ లను బాల్స్ లా చేసి వేయాలి.ప్రజలు వ్యక్తిగత దోమల నివారణ చర్యలు చేపడుతూ జ్వరం వచ్చిన యెడల వారి సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రుల యందు సంప్రదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. శ్రీరాములు దోమల నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉమామహేశ్వర్, సబ్ యూనిట్ ఆఫీసర్లు రవీందర్, అంజయ్య, ఇతర వైద్య సిబ్బంది రాజబాబు, అఫ్రోజ్, రాకేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# అత్తింటి వేధింపులకు వివాహిత ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 20 ,ప్రజాజ్యోతి:**భర్త,అత్తామామలు,ఆడపడచు



పెడుతున్న వేధింపులు భరించలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రామచందర్ రావు కథనం ప్రకారం కామారెడ్డి జిల్లాకు చెందిన అబ్రమ్ జ్ఞానేశ్వర్,భావన(26) దంపతులు వీరికి ఒక్క సంతానం.వీరికి 2023 నవంబర్ లో 16 తులాల బంగారంతో పాటు లక్ష రూపాయల కట్నం ఇచ్చి తల్లిదండ్రులు వివాహం జరిపించారు,పెళ్లయిన సంవత్సరం తర్వాత తన భర్త అబ్రమ్ జ్ఞానేశ్వర్,అత్త, మామలు అయిన సంగమని, అంజయ్య,చిన్న ఆడపడుచు అయిన శ్యామల అధిక వరకట్నం కోసం భావనను సూటిపోటి మాటలతో వేధింపులకు గురి చేస్తూ వచ్చారు,దీంతో ఆమె మంగళవారం రాత్రి కరీంనగర్ భగత్ నగర్ లో కిరాయికి ఉంటున్న ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి క్యాస కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు,

# పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం





**కోనరావుపేట:ఆగస్టు. 20(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోరుతూ చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు ఇందులో భాగంగా డీఏ బకాయిలు విడుదల చేయాలని పిఆర్సి అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మురళి నాయక్ మండల అధ్యక్షులు వెంగళ మహేష్ మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి వెంకటేష్ రాష్ట్ర బాధ్యులు దరిపెల్లి గంగాధర్ బి శ్రీనివాస్ జిల్లా బాధ్యులు పోతుగంటి శ్రీనివాస్ బాల్రెడ్డి కొట్టి శ్రీనివాస్ ఎం శ్రీనివాస్ వెంగల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిని సన్మానించిన మండల నాయకులు

**కోనరావుపేట:ఆగస్టు.20(ప్రజా జ్యోతి):**
భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా నియమితులైన గోపాడి సురేందర్ రావు ను మండల కేంద్రంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు



**కోనరావుపేట: ఆగస్టు.20(ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సీనియార్ నాయకులు దుర్గలత -రాజేశం కుమార్తె దివ్య-నవీన్ ల వివాహా మహొత్సవానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిని గోపి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించరూ అలాగే నూతనంగా రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై మొదటిసారిగా మండల కేంద్రానికి విచ్చేసిన పొన్నాల తిరుపతి రెడ్డి ని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ శాలువాతో సత్కరించరూ ఈ కార్యక్రమంలోజిల్లా కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, బీజేపీ ఉప అధ్యక్షులు చింతల పరుశురాం,మహిళా మోర్చా ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు దాసరి పూర్ణిమ %ఁ%గణేష్ నాయకులు డాక్టర్ మల్లేశం,దుర్గం తిరుపతి,బొల్లారం తిరుపతి , వంతడపుల సుధాకర్ ఎల్లమల్ల తిరుపతి, మండల కార్యవర్గ సభ్యులు కదర్ల వికాస్,చల్ల జితేందర్ రెడ్డి,శంకర్,వెలిశాల శేఖర్, బూత్ అధ్యక్షులు ,మల్లవేణి విజయ్,దుర్ల శంకర్, బాలరాజు,లంబ వేణు,ఆకుల నాగరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకుంఠరథముకు పలువురు విరాళాలు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 20:**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వైకుంఠ రతముకు పలువురు బుధవారం రోజున విరాళాలు అందజేశారు అందజేసిన వారిలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ 10000 వేలు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి 15000 వేలు వైస్ చైర్మన్ రాజమల్లు 10000 వేలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య ఎండి మునీర్ బంగారు రమేష్ మాదాసి సతీష్ కేతుపల్లి నరసింహారెడ్డి గూడెపు జనార్దన్ రెడ్డి రావి సదానందం పొట్యాల మొండయ్య పోచల సదానందం వీరంతా సుమారుగా లక్ష రూపాయల వరకు అందించినట్లు వైకుంఠ రథం ట్రస్టు నిర్వాహకులు మూల రమణారెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు ఆర్థిక సహాయం అందించిన వీరికి ట్రస్ట్ ఆధ్వర్యంలో అభినందించారు.

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 20:**భారతదేశం కొరకు ప్రాణ త్యాగం చేసిన మహానేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఘూజనవేన సదయ్య అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు పలువురు ఆయన దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

**-కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి**

**కొనరావుపేట: ఆగస్టు 20.(ప్రజా జ్యోతి) :**
రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి తెలిపారు కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించరూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు సైబర్ సెక్యూరిటీ 100 డయల్ పై తీసుకోవలసిన తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు అలాగే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో మండపాల దగ్గర సీసీటీవీ ల ఏర్పాటు పై ప్రజలకు అవగాహన చేశారు.



# మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి**



**గోదావరిఖని , ఆగస్టు 20(ప్రజా జ్యోతి):**
సింగరేణిలో పని చేస్తున్న మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం సింగరేణి కాలరేస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తుందని ఆ యూనియన్ ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం హామీ ఇచ్చారు.బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో యూనియన్ ఆర్జీ వన్ బ్రాంచి మైనింగ్ స్టాఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పని చేస్తున్న మైనింగ్ స్టాఫ్ కు ఏ వన్ గ్రేడ్ నుంచి ఈ వన్ గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని,కోల్ ఇండియా లాగా సింగరేణిలో అలవెన్సుల పై ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని,నైట్ షిఫ్ట్ అలవెన్సు ఇవ్వాలని,ప్రతి మైన్ నుంచి మైనింగ్ స్టాఫ్ నుండి కూడా బెస్ట్ సూపర్ వైజర్ అవార్డు ఇవ్వాలని,కోల్ ఇండియా లో ఏ వన్ గ్రేడ్ లో ఉన్న ఓవర్ మెన్ లకు సెకండ్ క్లాస్ (ఎస్ ఎం ఎం సి) సర్టిఫికెట్ ఉన్న వారికి ఎలాంటి ఎగ్జామ్ లేకుండా ఈ2 గ్రేడ్ ఇస్తారని,సింగరేణి లో కూడా అమలు చేయాలని,గని ప్రమాదాల్లో సూపర్ వైజర్ లను మానసిక వేదింపులకు గురి చేయడం మానుకోవాలని,కే.ఎల్.ఆర్ కొత్తగూడెం సాయంత్రం బిటెక్ చేయడానికి అనుమతి ఇచ్చిన విధంగా రామగుండం రీజియన్ పరిధిలో ఉన్న జేఎన్టీయూ,మంథని,బెల్లంపల్లి రీజియన్ పరిధిలో ఐజా మంచిర్యాల కళాశాలలో పై చదువుల కోసం అనుమతి ఇవ్వాలని,సింగరేణి లో ఓవర్ మెన్ పదోన్నతిలో ఒకే విధానం అమలు చేయాలని తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.యూనియన్ నాయకులు పెర్క మహేందర్ అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను,నాయకులు ఎస్ .వెంకట్ రెడ్డి,మైనింగ్ స్టాఫ్ రఘు,మనోజ్,వినయ్ కుమార్,రవి,శ్రీనివాస రావు,రవి కుమార్,రాకేష్ పాల్గొన్నారు.

# ఇల్లందకుంట లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఇల్లందకుంట,ఆగస్టు20 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్ ని ప్రోత్సహించారు. టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు.రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు. ఈ కార్యక్రమలో ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, గొడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గంగారం మహేష్ పెద్ది శివకుమార్ గొడుగు మానస మీసా రాజయ్య, భోగం సాయిరాం, తోడేటి కిషన్, బండి మల్లయ్య, మర్రి వీరారెడ్డి, గోరుకుంట్ల స్వామి, బైరెడ్డి కొండారెడ్డి, గడ్డి శ్రీనివాస్, మోతే మహేందర్, మంకు ఐలయ్య, సోషల్ మీడియా మండల ఇంచార్జి గొట్టే రాజశేఖర్, తాడెం దిలీప్, దంసాని తిరుపతి, రావుల రాజబాబు దార నరేష్ రేణిగుంట రవీందర్ రావుల మోహన్ రెడ్డి ఉప్పుల మల్లారెడ్డి ఉప్పుల శ్రీనివాసరెడ్డి శాతాల మధు మారేపల్లి వంశీ జక్కు కుమారస్వామి ఆకనపల్లి వెంకటేష్ గుండార కిరణ్ పైడిపల్లి దేవేందర్, ఎండి అజ్గర్ పాషా దాసరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసులు పరిష్కరించి వెంటనే ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి



**జమ్మికుంట, ఆగస్టు20 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సభ్యత్వ అభియాన్ లో భాగంగా హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి, వెంకట్రావుపల్లి, పోతిరెడ్డి పేట, రాంపూర్, చెల్పూర్, హుజురాబాద్, బో ర్నపల్లి, సింగపూర్ మొదలైన గ్రామాలలోని వివిధ పాఠశాలల్లో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలు పాఠశాలలను సందర్శించి వివిధ ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయ పదోన్నతులకు సంబంధించిన కోర్టులలో పెండింగ్ లో ఉన్న వివిధ కేసులను యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన 10,000 పిఎస్ హెచ్ఎం పోస్టులను డీఈడీ, బీఈడీ ఎస్జీటీలచే భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న5 డిఏ లను విడుదల చేయాలని మరియు పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు ప్రతి నెల మొదటి తారీకున చెల్లించాలని, కేజీబీవీ లలో పనిచేస్తున్న సిబ్బందికి సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, అదేవిధంగా వారికి మినిమం టైమ్ స్కేల్ వేతనాలు చెటల్లించాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తపస్ సంఘంలో సభ్యులుగా చేరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, జిల్లా కార్యదర్శి రాచకొండ పవన్ కుమార్, లక్కాకుల రాంప్రసాద్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెల్లోజు అరుణ్ కుమార్, పైడాకుల సదయ్య, తోడేంగ సంపత్ కుమార్, బి తిరుమల, జి సమ్మిరెడ్డి, వి శ్రీనివాస్ పృథ్వీరాజ్ సింగ్, వెంకటేష్, ఎస్ రాజేందర్, ఎం శ్రీదేవి, యు సంపత్ రాజ్, మారుతి ప్రసాద్, దయాకర్, కే వెంకటేశ్వర్లు ప్రశాంత్ వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ అభ్యర్థిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టిన ఎన్డీఏ సర్కార్

### -బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్



**జమ్మికుంట, ఆగస్టు20 ( ప్రజాజ్యోతి ):** బీసీల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి చిత్తశు ద్ధి లేదని , ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బీసీ అభ్యర్థిని కూడా బలపరచని దుస్థితిలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, తెలంగాణకు చెందిన రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును అభ్యర్థిగా ప్రకటించారని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ తెలిపారు. ఏ రాజకీయ పార్టీకైనా, ఏ కూటమికైనా వారి ఇష్టానుసారం అభ్యర్థిని ప్రకటించుకోవచ్చునీ, . దీనిపై ఎవరికి అభ్యంతరం లేదన్నారు., కాంగ్రెస్ పార్టీ చెప్పేది వేరు, చేసేది వేరు. ఆచరణలో చెప్పింది కనిపించడం లేదని, సమతుల్యత ఏమీ పాటించడం లేదని తెలిపారు.. నిత్యం కాంగ్రెస్ పార్టీ బీసీ జపమే చేస్తోంది. కానీ అభ్యర్థుల ఎంపికలో మాత్రం ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఒక్క ఓబీసీ అభ్యర్థి కూడా దొరకకపోవడం కాంగ్రెస్ పార్టీ దుస్థితిని బయటపెట్టిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నిజానికి బీసీ వ్యతిరేక ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. బీసీ అభ్యర్థిని ఉపరాష్ట్రపతిగా నిలబెట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు అండగా ఉండేది బిజెపి మాత్రమేన న్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరతను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణం అందించడానికి చర్యలు తీసుకున్నందుకు ప్రధాని మోదీ ,కేంద్ర మంత్రులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## గోద్రేజ్ ఆగ్రోవెట్ నుండి మొక్కజొన్న రైతులకు శుభవార్త 'అషిటక' కొత్త కలుపు మందు విడుదల




**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 20, (ప్రజాజ్యోతి)** మొక్కజొన్న పంటలో కలుపు నియంత్రణ కోసం గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ నూతన కలుపు మందును మార్కెట్లోకి విడుదల చేసింది. ఐఎస్కే జపాన్ సహకారంతో అభివృద్ధి చేసిన ఈ వినూత్న కలుపు మందుకు 'అషిటక' అనే పేరు పెట్టారు.మొక్కజొన్న రైతులు ప్రధానంగా ఎదుర్కొనే గడ్డి మరియు వెడల్పాటి ఆకులు గల కలుపు మొక్కలను నియంత్రించడానికి అషిటక సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. పంట ప్రారంభ దశలోనే కలుపు ముట్టడి రైతులకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తుంటుంది. ఈ సమస్యను అధిగమించేందుకు, 2 నుండి 4 ఆకుల కలుపు దశలో అషిటక వాడితే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని కంపెనీ వెల్లడించింది.ఈ సందర్భంగా గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె. మాట్లాడుతూ,"వ్యవసాయ రంగ భవిష్యత్తును కాపాడుతూ, రైతులకు సాధికారత కల్పించే పరిశోధన ఆధారిత పరిష్కారాలను అందించడం మా లక్ష్యం. మొక్కజొన్న రైతులు పంట తొలి దశలలో కలుపు నియంత్రణ ద్వారా మెరుగైన దిగుబడులు సాధించేందుకు అషిటక ఒక శక్తివంతమైన పరిష్కారం అవుతుంది" అని పేర్కొన్నారు.అషిటక వినియోగం వల్ల పంట-కలుపు పోటీ తగ్గి, నేలలోని తేమ, పోషకాలు పంటకు సమర్థవంతంగా అందుతాయి. పుష్పించే, ధాన్యం దశల్లో మొక్కల ఆరోగ్యానికి మద్దతు లభిస్తుంది. సిఫారసు చేసిన మోతాదు ఎకరానికి 400 మి.లీ.సర్ఫ్యాక్టెంట్ 50 మి.లీ. వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వచ్చే దిగుబడి నష్టాలను కూడా ఇది తగ్గిస్తుంది.పశువుల మేతతో పాటు పరిశ్రమలు, బయోఫ్యూయెల్ కోసం కూడా మొక్కజొన్నకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, రైతుల ఆదాయాన్ని స్థిరపరచడంలో అషిటక ముఖ్య పాత్ర పోషిస్తుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ తెలిపింది.

## ఛాంపియన్షిప్ ట్రోఫీ కి హుజురాబాద్ క్రీడాకారుడు భూపతిరాజ్ ఎపికన



**జమ్మికుంట, ఆగస్టు20 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులను తయారు చేయడానికి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీలో తూర్పాటి భూపతిరాజ్ భద్రాద్రి బ్రేవ్స్ జట్టుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు సి హెచ్ సంపత్ రావు , కరీంనగర్ జిల్లా సెక్రెటరీ బుర్ర మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ సునీల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, గంద్ర సమ్మిరెడ్డి , రవీందర్, దామోదర్ ,నీరటి రమేష్, మరియు సీనియర్ క్రీడాకారులు కేక్కర్ల సారయ్య , మహేష్ ,సతీష్ వర్మ, బాలకృష్ణ, పాల్గొని అభినదించారు. ఇటువంటి నైపుణ్యం కలిగిన క్రీడాకారులను తయారు చేయుటకు హుజురాబాద్ కబడ్డీ సీనియర్ క్రీడాకారులు ఎల్లవేళల కృషిచేటకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## కవ్వంపల్లి రాజేశం మృతి తీరని లోటు

### అంతిమయాత్ర లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట, ఆగస్టు20 ( ప్రజాజ్యోతి ):** మానకొండూరు శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా కరీంనగర్ జిల్లా కేంద్రం రాజీవ్ చౌక్ లోని వారి నివాసంలో బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లూరి సదానందం హాజరై కవ్వంపల్లి రాజేశం పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఆకినపల్లి భద్రయ్య కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లావాసికి ఓయూ డాక్టరేటు ప్రధానం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు 20:** పెద్దపల్లి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన సహాయక ప్రొఫెసరు అక్కెపల్లి శ్రీనివాస్ ఉస్మానియ యూనివర్సిటి డాక్టరేటు డిగ్రీని తెలంగాణా గవర్నరు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీనివాస్ మాట్లాడుతూ, మెషిన్ లెర్నింగ్ ఆధారిత నెట్వర్క్ ఇన్ట్రూషన్ డిటెక్షన్ రంగంలో చేసిన విశిష్ట పరిశోధనకు గానూ డాక్టరేటును అందుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్టణం శ్రీచైతన్య ఇంజినీరింగ్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసరుగ శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్నారు. ఏ నావెల్ ఫ్రేం వర్క్ ఆఫ్ అనోమలి బేసుడ్ నెట్ వర్క్ ఇంట్రుషన్ డిటెక్షన్ బై యూసింగ్ ఫీచర్ ఇంటిగ్రేషన్ విత్ డీప్ లర్నింగ్ టెక్నిక్ రంగంలో చేసిన పరిశోదనలు ఆయన అవార్డు ఎంపికకు దోహదపడ్డాయి. ప్రొఫెసర్ డాక్టర్ సాగర్, డాక్టర్ పివి సుధ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ అధ్యయన ఫలితాలు భవిష్యత్తులో సైబర్ భద్రత రంగానికి కీలకంగా మారనున్నాయి అని వారు తెలిపారు.

# సుద్దాల పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

### సామాజిక సేవలో ముందుంటున్న కచ్చకయల మహేష్




**కొనరావుపేట:ఆగస్టు.20(ప్రజా జ్యోతి)**
సుద్దాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేసిన సామాజిక సేవకర్త కచ్చకాయల మహేష్. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ సుమారు పదిహేను వేల రూపాయలు విలువ గల క్రీడా దుస్తులను పాఠశాలకు అందించిన కచ్చకాయల మహేష్ కు ధన్యవాదాలు తెలిపారు గత కొన్ని సంవత్సరాలుగా పూర్వ విద్యార్థి అయినా మహేష్ ఈ పాఠశాలకు ఏ సమస్య వచ్చిన, అడిగిన వెంటనే కాదనుకుంటా అనేక సహకారలు అందిస్తున్నారని అన్నారు.గతంలో కూడా స్కూల్ డ్రెస్సులకు ముప్పయి వేల రూపాయలు క్రీడా పోటీలకు ఇరవై వేల రూపాయల విలువగల క్రీడా బహుమతులను కూడా పాఠశాలకు అందించడం జరిగిందని ఇంతటి సహకారం చేస్తున్న కచ్చకాయల మహేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే పూర్వ విద్యార్థులు ,యువకులు మాట్లాడుతూ కచ్చకాయల మహేష్ చిన్ననాటి నుంచి సామాజిక సేవల్లో ముందుంటరని గ్రామంలో కుడా ఏ సమస్యా వచ్చిన తనకు తోచిన విధంగా అనేక సహాయ సహకారాలు అందిస్తున్నారని ఇలాంటి వ్యక్తి మాకు నేటి యువతకు ఆదర్శమని అన్నారు మనకు తోచిన సహాయాన్ని అందిస్తూ గ్రామాన్ని ,పాఠశాలను, అభివృద్ధి పరచుకోవాలన్నటువంటి ఆలోచన కలిగిన మహేష్ కు గ్రామ యువత తరఫున ధన్యవాదాలు తెలిపారు. అలాగే సామాజిక సేవాకర్త మహేష్ మాట్లాడుతూ నేను చదువుకున్న పాఠశాలలో గతంలో నేను విద్యార్థి గా ఉన్నపుడు మాకు టీచర్ల కొదవ పిఈటి కొదవ ఉండేది అని క్రీడలో రాణించాలన్న క్రీడా దుస్తులు కూడా లేనటువంటి పరిస్తితి ఉండేదని ఆ సమయంలో మాకు ఎంత ఆశ ఉన్నప్పటికీ క్రీడలలో వెనుకబడ్డమని అన్నారు ,అలాంటి పరిస్థితులు నేటి పిల్లలకు రాకూడదనే ఉద్దేశం తో పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు, క్రీడల్లో పోటీ పడాలంటే మానసిక ధైర్యం డ్రెస్ కోడ్ అని అలాంటి డ్రెస్ కోడ్ వల్ల ఆత్మస్థర్యంతో క్రీడల్లో ధైర్యంగా రాణిస్తారాన్న ఉద్దేశంతో క్రీడా దుస్తులను అందించానని తెలిపారు రాబోయే రోజుల్లో చదువులతోపాటు క్రీడల్లో మంచి విజయాలు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఎవరి ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా చదువు ఉంటేనే దేన్నైనా సాధించగలమని దానికి నిదర్శనమే ఇదే పాఠశాలలో చదివి ప్రధాని మోది చాయిపే చర్చలో పాల్గొన్న అలువల సాయి తేజ ఒక ఉదాహరణ అని అన్నారు విద్యార్థిని విద్యార్థులు చదువులో రాణిస్తే దేనినైనా సాధించగలుతారని అన్నారు.ఇకముందు కూడా పాఠశాల అభివృద్ధి కొరకు ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి అయినా నేను ముందుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజుల దేవి పి ఈ టి సంతోష్ ఉపాధ్యాయ బృందం విద్య కమిటీ మాజీ చైర్మన్ విజయ్ బి ఆర్మీ అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ ప్రతినిధి వంగాల భూమేష్ తెలంగాణ పవర్ యూత్ అధ్యక్షులు సింగం నరేందర్ కాదాసు నరసయ్య ఎర్రవెల్లి మహేందర్ బొడ్డు మధు దొబ్బల నరేష్ కచ్చ కాయల పరుశు రాములు రామోజీ సాయి ఎగదండి సుధీర్ పాల్గొన్నారు

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

### ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4314.88 కోట్ల రుణాలు మంజూరు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 20, (ప్రజాజ్యోతి)** వివిధ ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్య సాధనలో ఆర్థిక పరమైన అంశాల్లో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి జూన్ 2025 నెల వరకు రూ. 4314.88 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 1591.41 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1186.38 కోట్లు, విద్యా రుణాలకు రూ.3.38 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.57.24 కోట్లు, స్వయం సహాయక సంఘాల రుణాలు రూ.258 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 1218.47 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో




30.06.2025 వరకు 32.12 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన, దివ్యాంగులు వయోవృద్ధులకు ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, వీరికి ఖాతాలు ప్రారంభించేందుకు బ్యాంకులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్.బి.ఐ అధికారి తాన్య, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్, టీజీబి ఆర్ఎం బాలనాగు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 21 నుంచి 23 వరకు 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ క్యాంపులు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజాజ్యోతి), ఆగస్టు -20:** ఆగస్టు 21 నుంచి 23 వరకు 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, పెద్దపల్లి, రామగుండం పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాలలో ఆగస్టు 21 నుంచి 3 రోజుల పాటు ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆధార్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకుని పోషణ్ ట్రాకర్ ఎఫ్.ఆర్.ఎస్ 100 శాతం నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## భార్య పిల్లల బాగోగులు చూడని ఉద్యోగి సస్పెన్షన్

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు -20:**
తరచుగా గృహ హింసకు పాల్పడుతూ భార్యా పిల్లల బాగోగులు పట్ల శ్రద్ధ వహించని ప్రభుత్వ ఉద్యోగి ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫార్మసిస్టుగా పని చేస్తున్నకె.రవీందర్ భార్యా పిల్లలను పట్టించుకోకుండా వారి పోషణను నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆయన భార్య కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిందని అన్నారు. స్థానిక సఖి కేంద్రం సిబ్బంది భార్యాభర్తల ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రయత్నించగా, కె.రవీందర్ సహకరించలేదని, గృహహింస నిరోధక చట్టం ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ నోటీసులు జారీ చేసినప్పటికీ రవీందర్ కౌన్సిలింగ్ కు హాజరు కాలేదని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు నివేదిక అందించారని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగుల పరివర్తన నియమావళి ప్రకారం భార్య పిల్లల పోషణను నిర్లక్ష్యం చేస్తున్న ఫార్మాసిస్టు కె రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

## శ్రీరామ కోటి నామ లిఖిత పుస్తకాల సమర్పణ

**చొప్పదండి, ఆగస్టు 20(ప్రజా జ్యోతి):**
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బుధవారం శ్రీరామ కోటి నామ లికిత పుస్తకాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు.




చొప్పదండికి చెందిన ప్రముఖ గాయకుడు చీకట్ల లచ్చయ్య, డోలక్ వాయిద్య కళాకారుడు రాజు పాల్గొన్నారు. కరీంనగర్ శ్రీ నీలకంఠ భజన మండలి అధ్యక్షుడు ఆంజనేయులు, వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో 150 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ గిరి ప్రదక్షిణ చేసిన అనంతరం జరిగిన భజన కార్యక్రమంలో పాల్గొన్న చీకట్ల లచ్చయ్య, డోలక్ రాజులను ఆలయ అధికారులు సన్మానించారు.

## బీజేపీకి రాజీనామా

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)**



రాచర్ల గుండారం గ్రామానికి చెందిన బోడావత్ రవీందర్ నాయక్ బీజేపీకి రాజీనామా చేశారు. పార్టీ రాష్ట్ర ఎస్టీ కార్యవర్గ సభ్యులుగా వ్యవహరిస్తున్న ఆయన, గత కొద్దికాలంగా తనకు పార్టీలో తగిన గుర్తింపు దక్కకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బుధవారం ఆయన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపికి అందజేస్తానని వెల్లడించారు.

## బాడీ దానం గొప్ప సహృదయం



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)
తాను మరణించిన తర్వాత తన శరీరాన్ని దహనం చేయకుండా వైద్య విద్యార్థుల అధ్యయనార్థం మెడికల్ కాలేజీకి దానం చేయనున్నట్లు హామీ పత్రం రాసిచ్చిన దుంపెన రమేష్ సహృదయుడని మండల బిజెపి అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ప్రశంసించారు. తన అవయవాలు ఇతరుల ప్రాణాలకు ఉపయోగపడతాయని భావించి ఈ నిర్ణయం తీసుకోవడం సమాజానికి ఆదర్శమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి నాయకులు బందారపు లక్ష్మారెడ్డి తదితరులు రమేష్‌ను శాలువా కప్పి సన్మానించారు.

## మ్యాథమెటిక్స్‌లో డాక్టరేట్ పట్టా



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎనగందుల శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి గణితశాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ ఆయనకు డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ విజయంతో స్వగ్రామంలో ఆనందం వ్యక్తమవుతుంది. పలువురు ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, స్థానిక మేధావులు శ్రీనివాస్‌ను అభినందించారు.

## జాతీయ స్థాయికి బొప్పాపూర్ విద్యార్థిని ఎంపిక



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):
రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని డీ. శృతిక వాలీబాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ నెల 18, 19 తేదీల్లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-15 వాలీబాల్ పోటీల్లో ఆమె విశేష ప్రతిభ కనబరిచింది. ఆమె ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు. ఈ నెల 26, 27 తేదీల్లో మహారాష్ట్రలోని పూణేలో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో శృతిక పాల్గొననుందని పీడీ అక్బర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మధుమాలతి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది శృతికను అభినందించారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుంటే రాష్ట్రం ఉడికిపోతుంది

### బీసీ సంఘాల హెచ్చరిక




కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 20, (ప్రజాజ్యోతి)
రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలు ఆడుతోందని, వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఉగ్రరూపం దాల్చిన ధర్నా జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మూడు సంవత్సరాలుగా నిధులు విడుదల చేయకపోవడం వల్ల కాలేజీలు పతనం అంచున ఉన్నాయని, బోధన%-%బోధనేతర సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. "పేద విద్యార్థుల రక్తం తాగి ప్రభుత్వం అధికారంలో ఉంది. తల్లిదండ్రులు అప్పులపాలు అవుతున్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదవకుండానే మధ్యలోనే ఆగిపోతున్నారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీలు బంధించడంతో విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది హత్య కంటే భయంకరమైన అన్యాయం" అని వారు మండిపడ్డారు. కరీంనగర్ జిల్లాలోనే 105 కోట్లకు పైగా బకాయిలు మూడు ఏళ్లుగా పెండింగ్‌లో ఉంచి విద్యార్థుల భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తున్న ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన నడుపుతోందని ఆరోపించారు. "ప్రజా శత్రువులా వ్యవహరించే ఈ ప్రభుత్వానికి విద్యార్థుల ఆగ్రహమే సమాధానం అవుతుంది" అని గర్జించారు. "స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ స్కీంను నీరుగార్చి రద్దు చేయాలని ప్రయత్నిస్తే రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల మంది విద్యార్థులు వీధులకెక్కుతారు. మంత్రుల ఇళ్లు, ఎమ్మెల్యేల కార్యాలయాలు ముట్టడిస్తారు. ఆ రోజున ప్రభుత్వం దాక్కునే గుహలు కూడా దొరకవు" అని బీసీ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ప్రస్తుతం విద్యార్థులు, తల్లిదండ్రులలో మంటలు ఎగసిపడుతున్నాయని, ఇక ఒక్కరోజు ఆలస్యం చేసినా ఉద్యమ జ్వాలల్లో ప్రభుత్వం కాలి బూడిదవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం అధ్యక్షులు అనిల్ యాదవ్, యువజన సంఘం నగర అధ్యక్షులు నితిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాట వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, పయ్యావుల మహేష్, దుబ్బాసి ప్రణీత్, పొన్నం అశ్విత్, సూరజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోద్రేజ్ ఆగ్రోవెట్ నుండి మొక్కజొన్న రైతులకు శుభవార్త

### 'అషిటక' కొత్త కలుపు మందు విడుదల





హైదరాబాద్, ఆగస్టు 20, (ప్రజాజ్యోతి)
మొక్కజొన్న పంటలో కలుపు నియంత్రణ కోసం గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ నూతన కలుపు మందును మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఐఎస్‌కే జపాన్ సహకారంతో అభివృద్ధి చేసిన ఈ వినూత్న కలుపు మందుకు 'అషిటక' అనే పేరు పెట్టారు. మొక్కజొన్న రైతులు ప్రధానంగా ఎదుర్కొనే గడ్డి మరియు వెడల్పాటి ఆకులు గల కలుపు మొక్కలను నియంత్రించడానికి అషిటక సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. పంట ప్రారంభ దశలోనే కలుపు ముట్టడి రైతులకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తుంటుంది. ఈ సమస్యను అధిగమించేందుకు, 2 నుండి 4 ఆకుల కలుపు దశలో అషిటక వాడితే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని కంపెనీ వెల్లడించింది. ఈ సందర్భంగా గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె. మాట్లాడుతూ, "వ్యవసాయ రంగ భవిష్యత్తును కాపాడుతూ, రైతులకు సాధికారత కల్పించే పరిశోధన ఆధారిత పరిష్కారాలను అందించడం మా లక్ష్యం. మొక్కజొన్న రైతులు పంట తొలి దశలలో కలుపు నియంత్రణ ద్వారా మెరుగైన దిగుబడులు సాధించేందుకు అషిటక ఒక శక్తివంతమైన పరిష్కారం అవుతుంది" అని పేర్కొన్నారు. అషిటక వినియోగం వల్ల పంట-కలుపు పోటీ తగ్గి, నేలలోని తేమ, పోషకాలు పంటకు సమర్థవంతంగా అందుతాయి. పుష్పించే, ధాన్యం దశల్లో మొక్కల ఆరోగ్యానికి మద్దతు లభిస్తుంది. సిఫారసు చేసిన మోతాదు ఎకరానికి 400 మి.లీ.సర్ఫ్యాక్టెంట్ 50 మి.లీ. వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వచ్చే దిగుబడి నష్టాలను కూడా ఇది తగ్గిస్తుంది. పశువుల మేతతో పాటు పరిశ్రమలు, బయోఫ్యూయెల్ కోసం కూడా మొక్కజొన్నకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, రైతుల ఆదాయాన్ని స్థిరపరచడంలో అషిటక ముఖ్య పాత్ర పోషిస్తుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ తెలిపింది.

# దుర్గంధంతో విసిగిపోతున్న ఎల్లారెడ్డిపేట డబుల్ బెడ్‌రూం కాలని వాసులు

### సీజనల్ వ్యాధుల భయాందోళన

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):
ఎల్లారెడ్డిపేటలోని కేసీఆర్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీలో చెత్త, మురుగునీటి సమస్యలు తీవ్రంగా తలెత్తాయి. ఇళ్లలో వాడిన నీరు వెళ్లే మురుగు కాలువ పూర్తిగా చెత్తతో నిండిపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. కాలువ శుభ్రపరిచే బాధ్యత గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిదేనని, కానీ వారు తమ కాలనీలోకి రాకపోవడం వల్లే సమస్య తీవ్రతరమైందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పలు సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాలనీ సమీపంలో మురికినీరు నిల్వై చెరువులా మారిందని, అక్కడి నుండి దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని వాసులు తెలిపారు. పందులు, విషకీటకాలు సంచరించడం వల్ల





ఆరోగ్య సమస్యలు ముదురుతున్నాయని, సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ''మేము ఎల్లారెడ్డిపేటలోని వాసులమే. మా పరిస్థితిని ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలి. కాలనీలోని దుర్గంధాన్ని తొలగించి మమ్మల్ని కాపాడాలి" అని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీ అధ్యక్షుడు సుంకి భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇంటికి కడప పెట్టుకున్న లబ్ధిదారులు



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన లింగాల శ్యామల చంద్రయ్య, బుర్క రమ్య సత్యనారాయణలు శ్రావణ బుధవారం మంచి ముహూర్తం కావడంతో తమ గృహానికి కడప పెట్టుకున్నారు.ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు తమ బంధువులను, ఆడబిడ్డలను ఆహ్వానించారు. వారి ఆహ్వాన మేరకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండా డి. రామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, గుర్రపు రాములు, బండారి బాలరెడ్డి, గంట అంజనేయులు, గడ్డం జితేందర్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మెండే శ్రీనివాస్ యాదవ్, బుర్క సత్యనారాయణ, సోషల్ మీడియా ప్రతినిధి బిపేట రాజ్‌కుమార్, లింగాల దాసు, ఈసరి మల్లేశం, మంగురపు ఎల్లం, లింగాల ఆనందం, కోప్పల్లి ప్రభాకర్, గాదం రామదాసు, జోగుల సతీష్, గుండం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్దిదారులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కే.కే. మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్యతో పాటు స్థానిక కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు దసరాకల్లా పూర్తి చేసి గృహప్రవేశానికి ఆహ్వానించాలని, సన్నబియ్యంతో భోజనం పెట్టాలని కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులను కోరారు.

# మోడీ కానుకగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా మోడీ కానుక పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేయడం జరుగుతోంది.ఆ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 208 సైకిళ్లు, రాచర్ల తిమ్మాపూర్‌లో 21 సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సైకిళ్లను జిల్లా బీజేపీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా మండల ఎంఈఓ కృష్ణ హరి, హెచ్ఎం మధుమాలతి, మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, మండల కార్యదర్శులు దాసరి గణేష్, నంది నరేష్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ ప్రకాశ్, సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు బాలా గౌడ్, కొండాపురం సత్యం రెడ్డి, వంగల రాజు, సీనియర్ నాయకులు ఉడుగుల యాదగిరి, బందరపు లక్ష్మారెడ్డి, పిట్ల శ్రీశైలం, వంగ




బాపురెడ్డి, సింగర వేణి, కృష్ణ హరి, రంజిత్, మూడవత్ రవీందర్, దండు నవీన్, కొండ ప్రశాంత్, డాక్టర్ సతీష్, అరిగెల సత్తయ్య, మధు, సంతు, రాకేష్, గణేష్ నాయక్, రమేష్ నాయక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, బూత్ అధ్యక్షురాలు జోనాకంటి తేజశ్రీ, ఇలెందుల జ్యోతి, మంజుల తదితర మహిళా నాయకులు కూడా హాజరయ్యారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సైకిళ్లు అందుకుని సంతోషం వ్యక్తం చేశారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ:**

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్**



తంగళ్ళపల్లి ఆగస్టు 20: (ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ఆధ్వర్యం లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా జలగం ప్రవీణ్ మాట్లాడుతూ భారత దేశ మాజీ ప్రధాని,భారత రత్నా, ఐటీ రంగ నిపుణుడు రాజీవ్ గాంధీ 81 వ జన్మదినం పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించి,ఆయన దేశం కోసం చివరి శ్వాస ఉన్నంత వరకూ చేసిన సేవలను స్మరించుకున్నామన్నారు.రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ లు ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల పరుశురాం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మునిగల రాజు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రాజేశ్వర్ రావు, మచ్చ శ్రీనివాస్, గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, కటకం రాజు, బైరినేని రాము, చుక్క రాజశేఖర్, గుగ్గిళ్ళ భరత్ గౌడ్, సుద్దాల కరుణాకర్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో పీస్ మీటింగ్



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి): రాబోయే గణేష్ చతుర్థి, మిలాద్-ఉన్-నబి పండుగల నేపథ్యంలో ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ మీటింగ్ నిర్వహించారు.సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి అన్ని మతస్తులు హాజరయ్యారు. అధికారులు పండుగలను శాంతియుత వాతావరణంలో, సౌహార్దంతో జరుపుకోవాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించి పండుగలను విజయవంతంగా జరుపుకోవాలని కోరారు.

# గురుకులాల్లో సమస్యలు పట్టించుకోరా

## మాజీ ఎమ్మెల్యే రవిశంకర

చొప్పదండి, ఆగస్టు 20(ప్రజా జ్యోతి): రాష్ట్రంలోని గురుకులాలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతూ మసకబారుతున్నాయని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.నిర్వహణ, పర్యవేక్షణలోపం వల్లనే ఈ సమస్యలుతలెత్తుతున్నా యన్నారు. ప్రభుత్వగురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, మధ్యాహ్న భోజనం అందజేసే ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా ఆహారం కలుషితమైన సంఘటనలు చోటుచేసుకుంటుండటం దురదృష్టకరమని అన్నారు. విద్యార్థులు మరణిస్తుండటం బాధాకరమని చెప్పారు.గురుకులాల నిర్వహణలో ప్రభుత్వం ఒంటెత్తు పోకడ అనుసరిస్తూ తమ పంథాలోనే వెళ్తున్నదని ఉపాధ్యాయుల, విద్యావేత్తలు, తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడంలేదన్నారు.గురుకులాల్లోని ఉపాధ్యాయులు స్థానికంగా ఉండటం లేదని,గురుకుల విద్యాలయాలను పర్యవేక్షించడానికి విద్యాశాఖకుసంబంధించిపర్యవేక్షణాధికారులు అందుబాటులో లేకపోవడం శోచనీయం అని అన్నారు.వసతులు సరిగా లేకపోవడం తో పాఠశాలల్లో విద్యార్థులు ప్రైవేట్ స్కూల్ లలో చేరేందుకు ఆసక్తికన బరుస్తున్నారని చెప్పారు.ప్రభుత్వం ఇకనైనా గురుకులాల, సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలు సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్య, ఆహార నాణ్యత విషయాలలో ప్రభుత్వం ఖచ్చితమైన ప్రమాణాలు పాటించాలని సూచించారు.

# జూనియర్ కళాశాల విద్యార్థులకు మెటీరియల్ వితరణ

సింగరేణి

కారేపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులకు తెలుగు లెక్చరర్ సుధారాణి విద్యార్థులకు ఉపయోగపడే 6000 రూపాయల విలువ గల తెలుగు మెటీరియల్స్ ఉచితంగా విద్యార్థులకు డొనేషన్ చేశారు. పుస్తకాల వితరణలో కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా కళాశాల లెక్చరర్ సుధారాణి సొంత ఖర్చులతో మెటీరియల్స్ ను వితరణ చేయడం పట్ల కళాశాల ప్రత్యేక అభినందనలు తెలపడం జరుగుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం ఇప్పటినుంచి పరీక్షలకు ప్రిపరేషన్ కావాలని సూచించారు. అనంతరం కళాశాల లెక్చరర్ సుధారాణి మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మెటీరియల్స్ అందించడం జరిగిందని పబ్లిక్ ఎగ్జామ్ కి ప్రిపేర్ అయి మంచి ఉత్తీర్ణత శాతం సాధించి కళాశాలకు పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు.